# ఆగం వద్దు..అభివృద్ధి చూడండి

- కంటోన్మెంట్‌లో లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఇంటింటి ప్రచారంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేశ్



బొల్లారం: లాల్‌బజార్‌లో మహిళకు మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్,బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యామ్ కుమార్

బొల్లారం/మారేడ్‌పల్లి,నవంబర్ 23: ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు. గురువారం లాల్‌బజార్ తిరుమలగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యామ్‌కుమార్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి మ్యానిఫెస్టోలు పంచుతూ..లాస్య నందిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్య నారాయణ గౌడ్,యశ్వంత్ కుమార్,మేరీ తదితరులు పాల్గొన్నారు.

**రెజిమెంటల్‌బజార్‌లో...**

మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ..కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీఎన్. నర్సింహ ముదిరాజ్ మాట్లాడుతూ....కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎరగడం ఖాయమని, మెజార్టీయే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె. అశోక్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, ఆర్. సతీష్, రామ్‌మోహన్, సందీప్ ముదిరాజ్, క్రిస్టోఫర్, రామకృష్ణ, ప్రవీన్, రాంపల్లి గోపిబాబు, కిరణ్, బాబా, నవీన్, రాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ ఇందిరమ్మనగర్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకే ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తదితరులు



రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు..

## అండగా ఉన్న సర్కార్‌ను ఆదరించాలి

**రెండో వార్డులో టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**



వివిధ పార్టీలకు చెందిన వారిని బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

కంటోన్మెంట్, నవంబర్ 23: స్వరాష్ట్రంలో మైనార్టీలకు ప్రాధాన్యమిచ్చిన బీఆర్ఎస్ సర్కారును ఆదరించాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టీఎన్ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసూల్‌పురా ప్రాంతాన్ని దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. బుధవారం రాత్రి రెండో వార్డు ఇందిరమ్మనగర్‌లో పలు పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ గూటికి చేరారు. వీరందరికీ టీఎన్ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే సాయన్న అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మత కల్లోలాలు, కన్నీళ్లు లేవని పేర్కొన్నారు. ఢిల్లీ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ మైనార్టీలను పట్టించుకోలేదన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించడంలో ముస్లిం మైనార్టీలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు వార్డులోని పలు ప్రాంతాల్లో టీఎన్ శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ పాలక మండలి సభ్యుడు దేవులపల్లి శ్రీనివాస్, వాహబ్ భాయ్, అజ్జూ భాయ్, అలీ, అక్బర్, పాషా, ఫరూఖ్, ఖాదర్, శంకర్, జహంగీర్, భాషా, జంగిలి రాజు, అంజనేయులు, జిలానీ, శ్రీను, పొన్నాల బాబు, మేకల స్వామి, యాకూబ్, నగేష్, ప్రకాశ్ పాల్గొన్నారు.

## బీజేపీకి వార్డు అధ్యక్షుడు రాజీనామా

**- నేడో, రేపో మరికొంత మంది**

**పార్టీ వీడనున్నట్లు సమాచారం**



ఆరో వార్డు అధ్యక్షుడు అజయ్‌కుమార్ గౌడ్

కంటోన్మెంట్, నవంబర్ 23: ఎన్నికల ప్రచారంలో ఓ వైపు బీఆర్ఎస్ జోరు కొనసాగుతుండగా మరోవైపు బీజేపీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. టికెట్ల కేటాయింపుతో పాటు ప్రచార వ్యవహార శైలిపై అసంతృప్తితో ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో కమలం పార్టీ ఆగమవుతుంది. నిన్నామొన్నటిదాకా సమావేశాలు, సమ్మేళనాలతో బిజీగా ఉన్న గులాబీ అభ్యర్థి, ఇప్పుడు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి సమక్షంలో చేరికలు వరదలా సాగుతుండగా, మిగతా పార్టీలు గుడ్లు తేలేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్‌లోని కాషాయ నేతల తీరుతో ఒక్కొక్కరు పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం కంటోన్మెంట్ ఏడో వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు కేబీ శంకర్‌రావు బీజేపీకి రాజీనామా చేసి రోడ్డు షోలో మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉండగా గురువారం ఆరో వార్డు బీజేపీ అధ్యక్షుడు అజయ్‌కుమార్ గౌడ్ పార్టీకి, వార్డు అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ బీజేపీ కన్వీనర్‌కు రాజీనామా లేఖను పంపించారు. ఈ సందర్భంగా లేఖలో కొన్ని అంశాలను జతపరిచారు. ఇన్నాళ్లు పార్టీని వార్డులో ఎంతో బలోపేతానికి కృషి చేశానని తనకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామా లేఖను ఆమోదించాలని కోరారు. ఇదే తరుణంలో మరికొంత మంది నేతలు నేడో, రేపో పార్టీని వీడనున్నట్లు తెలుస్తోంది.



### బీఆర్ఎస్‌లో చేరిన టీడీపీ డివిజన్ అధ్యక్షుడు

సీతాఫల్‌మండి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు జీవీ కృష్ణ నేతృత్వంలో టీడీపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. లాలాపేట ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పద్మారావుగౌడ్‌ను కృష్ణ నేతృత్వంలోనే బృందం కలిసి బీఆర్ఎస్‌లో చేరేందుకు బేషరతుగా సిద్ధపడింది. వారికి పద్మారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. – కంటోన్మెంట్, నవంబర్ 23

- **సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థికి కుల సంఘాల మద్దతు**



**గంగపుత్ర సంఘం:** అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు వివిధ కుల సంఘాలు, స్థానిక సంఘాలు బేషరతుగా మద్దతు తెలుపుతున్నాయి. తాజాగా బౌద్ధనగర్ గంగపుత్ర సంఘం పద్మారావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం సమావేశంలో తీర్మానించి, పద్మారావును ఘనంగా సన్మానించారు. పద్మారావుకు అండగా నిలవాలని, రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి సీఎం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ శైలజ, నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
– ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 23



### లాస్య నందితకు మద్దతుగా

*అసెంబ్లీ ఎన్నికలో భాగంగా గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత గెలుపుకోసం ప్రచారం చేస్తున్న బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, తదితరులు. కంటోన్మెంట్*

